విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 25 సెప్టెంబరు 2025 8 పేజీలు



శ్రీవారికి పట్టువస్త్రాలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో తొలిరోజైన బుధవారం రాత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవేంకటేశ్వరస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు.ముందుగా ముఖ్యమంత్రి బేడి ఆంజనేయస్వామివారి ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడినుంచి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ స్వాగతం పలికారు.

అనంతరం ముఖ్యమంత్రి ధ్వజస్తంభానికి నమస్కరించుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. వకుళామాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహస్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదమంత్రోచ్ఛారణతో వేద పండితులు ఆశీర్వదించారు. టీటీడీ చైర్మన్, ఈవో లు ముఖ్యమంత్రి కి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా 2026 ఏడాది టిటిడి డైరీలు, క్యాలెండర్లను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, పలువురు టిటిడి బోర్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులలో జేఈవో వీరబ్రహ్మం, ఎస్పీ సుబ్బారాయుడు, సీవీఎస్వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవోలు లోకనాథం,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బై పాస్ రోడ్డు పనులు వేగవంతం కావాలి

- హౌసింగ్ లే అవుట్‌లో మౌలిక వసతులు కల్పించాలి
- చిత్తూరు నగరంలో పర్యటించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూర్ నగరంలో బుధవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ క్షేత్రస్థాయిలో పర్యటించారు . నగరంలోని కట్టమంచి బైపాస్ రోడ్డు పనులు వేగవంతం కావాలని చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ ను ఆదేశించారు. గాంధీ రోడ్డు, కట్టమంచి బైపాస్ రోడ్, దొడ్డిపల్లి ఎన్టిఆర్ హౌసింగ్ లే అవుట్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో రోడ్డు విస్తరణకు సంబంధించి గాంధీ రోడ్డులో పనులు వేగవంతం చేయాలని, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజి, విద్యుత్ స్తంభాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు. ఆనంతరం కట్టమంచి బైపాస్ రోడ్డు చేరుకున్న కలెక్టర్ కట్టమంచి వై జంక్షన్ నుండి మురగాన పల్లి వరకు గల 2.25 కి.మీ ల రోడ్డు నిర్మాణం లో భాగంగా 1.1 కి.మీల

2లో

ప్రతిష్టాత్మక స్కాచ్ అవార్డు సాధనపై...

కలెక్టర్‌ను అభినందించిన మంత్రులు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటే శ్వర్ ఇటీవల డిల్లీలో ఎంతో ప్రతిష్టాత్మకమైన స్కాచ్ అవార్డు అందుకున్న సందర్భంగా రాష్ట్ర మంత్రులు అనగాని సత్య ప్రసాద్, ఆనం రామనారాయణ రెడ్డి, హస్త కళల అభివృద్ధి చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ లు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చంద్రగిరి మండలంలోని ఏ రంగంపేట, కందుల వారిపల్లి, చిన్న రామాపురం గ్రామపంచాయతీల

2లో

అప్పు తీర్చలేదని..

వంట మాస్టర్ హత్య

- విచారణ చేపట్టిన డిఎస్పి సాయినాథ్
- పోలీసుల అదుపులో నిందితులు

విశాలాంధ్ర - పూతలపట్టు: జీవనోపాధి కోసం హెూటల్లో వంట పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. కుటుంబ ఖర్చులు నిమిత్తం హెూటల్ యజమాని దగ్గర అప్పు తీసుకున్నాడు. వంట పనికి సరిగా రావడం లేదని అప్పు తీరడం లేదని హెూటల్ యజమాని తరచూ గొడవపడేవారు. సోమవారం రాత్రి హెూటల్ యజమాని తన స్నేహితునితో కలిసి వంట మాస్టర్ రూబిన్ తలపై గాయం చేయడంతో రూబిన్ మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు చంద్రగిరి మండలం ఐతేపల్లె దళిత వాడకు చెందిన రూబిన్ వృత్తిరీత్యా వంట మాస్టర్. బంగారుపాళ్యం మండలం టీ కురపల్లికి చెందిన విజయ్ చౌదరి పూతలపట్టు మండలం టి.రంగంపేట జాతీయ రహదారివద్ద చౌదరి నెల క్రితం హెూటల్ ని ప్రారంభించాడు. ఈ హెూటల్లో రూబిన్ వంట మాస్టర్గా పనిచేస్తు న్నాడు.

2లో

కలెక్టర్‌ను అభినందించిన మంత్రులు

(మొదటి పేజీ తరువాయి) సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా మొదలైన స్వర్ణ నారావారిపల్లి ప్రాజెక్ట్ ప్రారంబి ,ంచిన మొదటి సంవత్సరంలోనే 1600 గృహాలపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసినందుకు దేశంలోని ప్రతిష్టాత్మక స్కాచ్ గోల్డన్ పురస్కారానికి ఎంపిక కావడం, ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ భిజిలి యోజన పథకం, రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ తోడ్పాటుతో ఈ ప్రాజెక్టులో భాగంగా 1600 గృహాల పై 20.68 కోట్ల రూపాయల ఖర్చుతో సౌర ఫలకాలను 45 రోజులలో పూర్తి ఉచితంగా ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వ వాటా 10.19 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటా 10.49 కోట్లు. 3396 కిలోవాట్ల ఇన్స్టాల్డ్ కెపాసిటీ తో ఏర్పాటు కాబడిన ఈ సౌరఫలకాలు ఒక సంవత్సరానికి 3.79 కోట్ల రూపాయల విలువ చేసే 4.89 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తాయి. ఇది 1.92 లక్షల చెట్ల యొక్క కార్బన్ ఉద్గారాల తగ్గింపు సామర్థ్యానికి సమానమైనదని, ఈ సందర్భంగా కలెక్టర్ కృషి, పర్యవేక్షణలో సాధించిన పలు ప్రాజెక్టుల ప్రగతి, అంకితభావాన్ని ప్రశంసించారు. స్కాచ్ అవార్డు సాధన ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాలనలో మోడల్ మార్గదర్శకంగా నిలిచినట్లేనని పేర్కొన్నారు. మంత్రులు, చైర్మన్ కలెక్టర్ ప్రతిష్ఠను, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సందర్భంలో ఈ ఘనతకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

వంట మాస్టర్ హత్య

(మొదటి పేజీ తరువాయి) రూబిన్ గత కొన్ని సంవత్సరాలుగా విజయ్ చౌదరికి తెలుసు తన హెూటల్లో పనిచేస్తున్నాడని వంట మాస్టర్ కి ముందుగానే 20 వేలు అప్పుగా ఇచ్చాడు. కుటుంబ ఖర్చుల నిమిత్తం మరల 20 మేలు ఇచ్చాడు. అప్పు తీసుకున్న రూబిన్ హెూటల్ కి పనికి సరిగా రావడం లేదని గత వారం రోజులుగా రూబిన్‌ని హెూటల్ యజమాని మందలిస్తున్నాడు. అయినా రూబిన్ తన ప్రవర్తన మార్చుకోలేదు. హెూటల్ యజమాని విజయ్ చౌదరికి కోపం వచ్చి సోమవారం తన మిత్రుడు శ్రీనును తోడు పెట్టుకుని ముగ్గురు కలిసి మద్యం సేవించి హెూటల్ దగ్గర ముగ్గురు కలిసి గొడవపడ్డారు. దీంతో గొడవ ఎక్కువ కావడంతో చుట్టుపక్కల వాళ్ళు చూస్తారని రూబిన్ బాడుగ ఉన్న తేనేపల్లి జగనన్న కాలనీ దగ్గరకు వచ్చి అక్కడ మద్యం సేవించి రూబిన్‌తో మరలా గొడవపడ్డారు. డబ్బులు ఇస్తావా డ్యూటీ కి వస్తావా అని రాత్రంతా గొడవ పడ్డారు. గొడవ పెద్దది కావడంతో తన మిత్రుడు శీను ఇద్దరూ కలిసి రూబిన్‌ని కొట్టి తలపై గాయపరిచారు. రూబిన్ స్పృహ కోల్పోవడంతో వాళ్లు రూమ్ లో వదిలేసి వెళ్లిపోయారు. మంగళవారం ఉదయం విజయ చౌదరి, శ్రీను అనుమానం వచ్చి జగనన్న కాలనీలో ఉన్న రూబిన్‌ను చూడగా స్పృహ లేకుండా పడి ఉండడంతో గమనించి భయపడి తేనేపల్లి టోల్గేట్ వద్ద ఉన్న రహదారులు అంబులెన్స్‌లో రూబిన్‌ను తీసుకొని చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించి ఇద్దరు వెళ్లిపోయారు. దీంతో చిత్తూరు ఆస్పత్రి నుండి పూతలపట్టు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు తమ స్టైల్ లో విచారణ కొనసాగిస్తున్నారు. రూబిన్ చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయా హాస్పిటల్ కి అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పూతలపట్టు పోలీస్ స్టేషన్ ఇంచార్జి సీఐ శ్రీధర్ నాయుడు, డీఎస్పీ సాయినాథ్ తేనెపల్లి జగనన్న కాలనీ రూబిన్ బాడుగ ఇంటిని పరిశీలించి వివరాలు సేకరించారు. చిత్తూరు నుండి క్లూస్ టీం, తిరుపతి నుండి రీజనల్ ఫోరెన్సీ క్లబ్ అసిస్టెంట్ డైరెక్టర్ రమణమ్మ తన బృందంతో వచ్చి వివరాలు సేకరించారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. బుధవారం రూబిన్‌కి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. డి.ఎస్.పి మరోసారి రూబిన్. నివాసమున్న జగనన్న కాలనీలో ఇంటి ఓనర్ ని చుట్టుపక్క వాళ్ళని విజయ్ చౌదరి నడిపిస్తున్న హెూటల్ పక్కన దుకాణదారులను విచారించి వివరాలు సేకరించారు.

బై పాస్ రోడ్డు పనులు వేగవంతం కావాలి

(మొదటి పేజీ తరువాయి) నిడివి గల బైపాస్ రోడ్డు లోని భాగానికి సంబంధించి బిటి రోడ్డు పనులు వేగవంతం కావాలన్నారు. ఇందుకు సంబంధించి , ఎంపి లాడ్స్ రూ.50 లక్షలు, కలెక్టర్, చుడా, కార్పొరేషన్ కింద రూ.47 లక్షలు నిధులు ఉన్నాయని, ఈ నిధులను వెంటనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు కోటి రూపాయలు అదనంగా రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వచ్చే వారం లోపు జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి చేయాలన్నారు. దొడ్డిపల్లి లోని ఎన్టిఆర్ హౌసింగ్ లే అవుట్ లను కలెక్టర్ పరిశీలించారు. హౌసింగ్ లే అవుట్ కు దారి సౌకర్యం, త్రాగునీటి వసతి ఏర్పాటు చేయాలని హౌసింగ్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు తమకు కేటాయించిన స్థలాలలో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. హౌసింగ్ లే అవుట్ లో వివిధ దశాలల్లో నిర్మాణంలో ఉన్న గృహాల ను త్వరితగతిన స్టేజ్ కన్వర్షన్ జరగలన్నారు. అయిన గృహాలలో లబ్ధిదారులు ఆవాసం ఉండేలా చూడాలన్నారు. దారి సమస్యకు అవసరమైతే ప్రైవేట్ భూమిని సమీకరించి రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. త్రాగునీటికి ఇబ్బందిగా ఉందని, వాటర్ ట్యాంక్ నిర్మించాలని స్థానికులు కోరగా మరో రెండు వారాలలో అవసరమైతే కొత్త బోర్లు వేయడం లేదా ప్రస్తుతం ఉన్న బోరులో నీటి మట్టం తగ్గినట్లైతే భూగర్భ జల వనరుల శాఖ ద్వారా ప్రస్తుతం ఉన్న బోరు లోతును మరింత పెంచి నీటి వసతిని ఏర్పాటు చేస్తామని, మూడు నెలలలో నీటి ట్యాంక్ ను ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా శ్రీ కళ్యాణ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- వైఖానస ఆగమోక్తంగా సాగిన ధ్వజారోహణం
- కంకణ దారుడైన చెవిరెడ్డి సోదరుడు రఘునాథరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి 18 వ వార్షిక బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. బుధవారం సాయంత్రం 5.30 గంటల నుంచి 6గంటల మధ్యన ఆగమోక్తంగా జరిగిన ధ్వజారోహణంతో ముక్కోటి దేవతలను ఉత్సవాలకు ఆహ్వానం పలికారు. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు, భక్తుల గోవింద నామ స్మరణల నడుమ ధ్వజారోహణ కార్యక్రమం కన్నులపండువుగా సాగింది. ముందుగా స్వామి వారి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. భేరితాడనం, భేరిపూజ, ధ్వజపటం, నవసంధి, శ్రీవారి మాడ వీధి ఉత్సవం, ఆస్థానం నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభంకు విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి.నూతన వస్త్రంపై గరుత్మంతుణ్ణి లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. అష్టదిక్పాలకులను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడమే దీని లక్ష్యం. పెద్దశేషునిపై పరమపథనాథుడు శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు బుధవారం రాత్రి 7.30 నుండి 10 గంటల వరకు పెద్దశేష వాహన సేవ జరిగింది. కంకణభట్టార్ శ్రీనివాసాచార్యులు ఉత్సవ మూర్తులను పరమపదనాథుని అవతారంలో ముస్తాబు చేశారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారు ఏడుతలల పెద్ద శేషునిపై పరమపదనాథుని అలంకారంలో స్వామి వారు భక్తులను అనుగ్రహించారు. పెద్ద శేషునిపై విహరించే స్వామి, అమ్మవార్లను భక్తులు దర్శించి కర్పూర హారతులతో తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల గోవింద నామ స్మరణల మధ్యన పెద్ద శేషవాహనం తుమ్మలగుంట గ్రామంలోని పురవీధుల్లో తిరిగింది. పెద్ద శేష వాహన సేవలో కంకణదారుడైన చెవిరెడ్డి సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి, మంజుల దంపతలు, చెవిరెడ్డి లక్ష్మి, కుమారులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. పెద్ద శేష వాహన వైశిష్ట్యం..ఆదిశేషుడు తన శిరస్సుపై సమస్త భూమండలాన్ని మోస్తుంటారు. శ్రీహరికి సన్నిహితుడైన ఆదిశేషుడు రామావతారంలో లక్ష్మణునిగా, ద్వాపర యుగంలో బలరామునిగా అవతరించి శ్రీమన్నారాయణుడికి అత్యంత ప్రీతిపాత్రుడుగా ఉన్నాడు. శేష వాహనం అనగానే దాస్య భక్తికి నిదర్శనం. స్వామి వారికి పానుపుగా, దిండుగా, పాదుకలుగా, ఛత్రంగా, వాహనంగా శేషుడు సేవ చేస్తుంటాడు. శేషుడిని దర్శిస్తే పశుత్వం తొలగి మానవత్వం, దాని నుండి దైవత్వం, ఆపై పరమపదం సిద్ధిస్తాయని భక్తులు నమ్మకం.పాకాల మండలం నుంచి సారె సమర్పణ బ్రహ్మోత్సవాలలో తొలిరోజున పెద్దశేష వాహనంకు పాకాల మండలం నుంచి భక్తులు స్వచ్ఛందంగా సారె తీసుకువచ్చి సమర్పించారు. మండలంలోని దామలచెరువు, ఉప్పరపల్లి, పెద్దరామా పురం, కొత్త వడ్డేపల్లి, మొగరాల, రమణయ్యగారి పల్లి, గానుగపెంట, ఇ.పాలగుట్ట పల్లి, వల్లివేడు, పేరసానిపల్లి, మద్దనాయునిపల్లి, పదిపుట్లబైలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి సారెను సమర్పించారు. గ్రామ శివార్లకు చేరుకున్న సారెకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు సాదర స్వాగతం పలికి మేళతాళాలు, మంగళవాయిద్యాలతో సాదరంగా ఆహ్వానం పలికారు. కంకణ దారుడైన రఘునాథరెడ్డి తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయడానికి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి కంకణ ధారణ చేసుకున్నారు. బుధవారం ఉదయం అభిషేక సేవలో పాల్గొన్న ఆయన సాయంత్రం ధ్వజారోహణ సమయంలో కంకణ దారణ చేసుకుని ఉత్సవాల నిర్వహణ బాధ్యతలను స్వీకరించారు. అక్టోబరు 2వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు ఆయన కంకణదారునిగా వ్యవహరిస్తారు.

అన్నపూర్ణేశ్వరి అలంకారణలో నైనేరమ్మ అమ్మవారు

విశాలాంధ్ర - కార్వేటినగరం :శ్రీశ్రీశ్రీ నైనేరమ్మ దేవస్థానం నందు దేవీ నవరాత్రుల్లో భాగంగా మూడవరోజు అన్నపూర్ణేశ్వరి అలంకారంతో అమ్మవారు కొలువు తీరి ఉన్నారు ఈరోజు ఉభయ దారులైన ఆముదాల మురళి మరియు సుగుణ దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు మంగళ ద్రవ్యాలను సమర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం ఊంజల సేవ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ కానిస్టే బుల్, కార్యనిర్వాహకుడు డి.ప్రకాష్ జె.కుమారస్వామి కే బొబ్బిలి కే భాస్కర్ కే కుమారి ఆముదాల భీమయ్య పి సుధా పి సుబ్రహ్మణ్యం ఎం.శంకర్ పి ముని సోమ సుందరం పెళ్ళై గారు మరియు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించడం జరిగింది.

పెద్దపంజాణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో
వివిధ స్పెషలిస్ట్ డాక్టర్లు మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర - పెద్దపంజాణి :మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెద్దపంజాని లో బుధవారం స్వస్తి నారి సశక్త్ పరివార అభియాన్ క్యాంప్ సందర్భం గా గైనిక్ స్పెషలిస్ట్ డా.మీనాక్షి డెంటల్ స్పెషలిస్ట్ డా.దేవరాజ్ చెవి ముక్కు గొంతు స్పెషలిస్ట్ డా.యుగంధర్ ,చిన్నపిల్లల స్పెషలిస్ట్ డా.ప్రవీణ్ వివిధ రోగులకు 222 మందికి పరీక్షలు చేసి వారికి తగు సూచనలు సలహాలు తెలియజేశారు అనంతరం అవసరమైన వారికి రక్త పరీక్షలు చేసి తగు వైద్యం అందించారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మురళీకృష్ణ సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలన కోసమే పి4

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండలంలోని పి 4 ట్రైనింగ్ ప్రోగ్రాములో భాగంగా బుధవారం స్వర్ణ ఆంధ్ర ఏ2047 కార్యక్రమంలో భాగంగా పేదరిక నిర్మూలన చేయాలనే ఉద్దేశంతో మండలంలో గుర్తించబడిన నిరుపేదలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందజేసి వారిని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన మార్గద ర్శకులతో సమన్వయం చేసుకొని నిరుపేదలకు అభివృద్ధి ఫలాలను అందించేందుకు అందరూ ఉద్యోగస్తులు సమన్వ యంతో పనిచేయాలని ఎంపీపీ ఎన్. రెడ్డప్ప అన్నారు .పెద్దపంజాణి మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో బుధవారం సచివాలయ ఉద్యోగస్తులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం ఉద్యోగస్తులం దరికీ ట్రైనింగ్ నిర్వహించడం అయినది ట్రైనింగ్ నందు ఎంపీపీ రెడ్డప్ప, ఎంపీడీవో కే ఎన్ బాలాజీ, డిప్యూటీ ఎండిఓ శారదా దేవి, శిక్షకులు మధుసూదన్, శ్రీజ ,సచివాలయం ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

గాయత్రి దేవిగా శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట క్రాస్ రోడ్డు ఎల్ ఎస్ నగర్ వద్ద గల శ్రీశక్తి చాముండేశ్వరి అమ్మవారు గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల్లో మూడవ రోజైన బుధవారం అమ్మ వారికి అమ్మ వారికి ప్రత్యేక అభిషేక ము, అలంకారం, హెూమం వంటి పూజాది కాలను నిర్వహించారు. అనం తరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్ర మము నిర్వ హిం చారు. మూడవ రోజు కార్యక్రమాలకు ఉభయ దారులుగా డి.రాజేశ్వరి, డి.వీణా, జయచం ద్రారెడ్డి,ఎం. జయలక్ష్మీలు వ్యవహరిం చారు. ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్‌రెడ్డి అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా దగ్గరుండి జాగ్రత్తలు తీసుకున్నారు.

మహారాజ రాజశ్రీ గౌరవనీయులైన తిరుపతి
5వ జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం.171/2023, ఓ.ఎస్.నెం.121/2017
గొట్టిపాటి నితిన్ శ్రీనివాస్ (మైనర్)
వారి తల్లి తరపున/ నేచురల్ గార్డియన్
శ్రీమతి గొట్టిపాటి స్వాతి ...మనువుదారు/వాది
Vs.
గొట్టిపాటి జయరామ నాయుడు & ఇతరులు
...రెస్పాండెంట్స్/ప్రతివాదులు
4వ రెస్పాండెంటుకు నోటీసులు
ఆర్4) శ్రీమతి యల్లంకి శ్రీలక్ష్మి భర్త ధనంజయ నాయుడు, 2వ మెయిన్ రోడ్డు, ఎయిర్ బైపాస్ రోడ్డు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, తిరుపతి
పై దావా సందలి రేస్టోరెషన్ పిటీషన్ ఐ.ఎ. నెం. 171/2023 ఇన్ ఓ.ఎస్. నెం. 121/2017 సందు నాల్గవ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు నిమిత్తమై వాయిదా 14.10.2025వ ఉంటున్నది. కావున సదరు వాయిదా రోజున పై కనిన కోర్టువారి ఎదుట మీరు నేరుగా గాని లేక వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల పై కనిన కేసు మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
వాయిదా తేది. 14.10.2025
ముప్పారపు బాలక్రిష్ణమ నాయుడు
ఎస్.రాహుల్
అడ్వకేట్స్, తిరుపతి

కనకదుర్గమ్మకు ముక్కంటి పట్టువస్త్రాలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారికి ముక్కంటి ఆలయం తరపున బుధవారం పట్టువస్త్రాలను సమర్పించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఈవో బాపిరెడ్డి మేళ తాళాల నడుమ, వేదమంత్రో చ్చరణల నడుమ ఈ పట్టు వస్త్రాలను ఆలయ అధికా రులకు అందజేశారు. వీరిని వేదపండి తులు ఆశీర్వదించి అమ్మవారి జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మ వారి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

అచ్చం నాయుడుని కలిసిన నియోజకవర్గ నాయకులు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ డైరెక్టర్ గా వీకోట మండల తెలుగుదేశం అధ్యక్షుడు ఏఎం రంగనాథ్ ఎన్నిక కావడంతో ఆయన ప్రమాణ స్వీకారానికి బైరెడ్డిపల్లి వీకోట మండల నాయకులు విజయవాడ ప్రధాన కార్యాలయంలో ఆయనకుశుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు క్యాబినెట్ మినిస్టర్ అచ్చం నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అధ్యక్షులు వీరిని అడిగి తెలుసుకున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి తోపాటు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవి ఆలయంలో ఘనంగా చండీయాగం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: దసరా శరన్నవరాత్రుల సందర్భంగా సూళ్లూరుపేట లోని శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవి ఆలయం నందు ప్రతిరోజు చండీయాగాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయంలోని యాగశాల నందు, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య హెూమాలు వేసి, చండీ యాగాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శరన్నవరాత్రుల్లో మూడవ రోజున హైదరా బాదుకు చెందిన బారతుల కళ్యాణ్ కుమార్, గాయత్రి దంపతుల చేతుల మీదుగా ఆలయంలోని వేద పండితులు ఈ యాగాన్ని నియమనిష్ఠలతో నిర్వహించడం జరిగింది. ఆలయ కార్యనిర్వాహణాధికారి బి ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

విద్యార్థులు సేవా దృక్పథం కలిగిఉండాలి

విశాలాంధ్ర - పాకాల : విద్యార్థులు సేవా దృక్పథం కలిగి ఉండాలని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ హరినాథ్ ఆచారి తెలిపారు. బుధవారం స్థానిక పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇంచార్జి ప్రిన్సిపాల్ హరినాధ ఆచారి ఆధ్వర్యంలో ఎన్.ఎస్. ఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ, సేవా గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో సమాజ సేవ కూడా అంతే ముఖ్యమన్నారు.ఇతరులకు మంచి చేసే గుణాన్ని అలవర్చుకొని సమాజ సేవ చేసి మంచి పౌరులుగా నిలవాలన్నారు. గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ముని రాజ, అధ్యాపకులు శ్రీనివాస ప్రసాద్ ,ఆనంద్ ,బాలు , చలమారెడ్డి ,మోహన రంగా, ఫరీద్, గిరిజ, విజయనిర్మల ,పద్మజ ,రూప తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - పుత్తూరు: పుత్తూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్ కోరారు. బుధ వారం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ జె చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ నోటి రొమ్ము గర్భాశయ క్యాన్సర్ మొదలగునవి వాటికి స్క్రీనింగ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు -176, అధిక రక్తపోటుబి93, చెవి ముక్కు గొంతుకు సంబంధించిబి13, కళ్ళకు సంబంధించిబి47, మానసిక సంబంధితబి18, చర్మ సంబంధితబి21, టీబీ సంబంధితబి20, ఇతర సంబంధిత వ్యాధులుబి128 మొత్తం 783 మంది వైద్యసేవలు పొందారు. కార్యక్రమంలో డాక్టర్లు హనా అంజుము, డాక్టర్ అశోక్ వర్ధన్ కుమార్ ,డాక్టర్ సురేష్ ,డాక్టర్ పల్లవి , డాక్టర్ సస్యశ్రీ, డాక్టర్ ప్రకాష్‌రావు, స్టాఫ్‌నర్స్ రమాగౌరీ ,ఫారెన్సిస్ట్ అన్నాదొరై, టీబీ యూనిట్, వైద్యశాల సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలపై మౌనం తగదు

విశాలాంధ్ర - తిరుపతి : ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పట్ల ప్రభుత్వం మౌనం వహించడం సరికాదని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జగ న్నాథం, ఉపాధ్యాయవాణి సంపాదకవర్గ సభ్యుడు జి.గురుప్రసాద్, డివిజనల్ కన్వీనర్ సి.వాసు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం తిరుపతిలోని ఎస్టియు భవన్ నందు జరిగిన ఒక సమావేశంలో వారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఏమాత్రం ఉపాధ్యాయుల సమస్యలను ఏమాత్రం పట్టించుకోకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలును విస్మరించి, మౌనం వహించడం సరికాదన్నారు. 12వ పిఆర్సి గడువు దాటి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నప్పటికీ, కమిటీ నియామకంపై గాని,మధ్యంతర భృతి ప్రకటన విషయంలో గానీ చర్యలు చేపట్టకపోవడం దారుణమ న్నారు. అదేవిధంగా 11వ పి ఆర్ సి బకాయిల విషయంలోనూ,డిఎ బకాయిల విషయంలోనూ స్పందన లేదన్నారు.నాలుగు డిఏలు పెండింగులో ఉంటే దసరాకు కనీసం రెండు డిఏ లు అయినా ప్రకటిస్తారని ఉద్యోగులు వేయి కళ్ళతో ఎదురుచూస్తా ఉంటే ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం ఉద్యోగుల ఆశలపై నీళ్లు చల్లడమేనన్నారు.సరెండర్ లీవ్ బకాయిల విషయంలో రెండు సంవత్సరాల నుండి చెల్లింపులు చేయకుండా సాగదీస్తున్నారన్నారు. పదవీ విరమణ చెందిన ఉద్యోగులకు పదవీ విరమణ చెందేన రోజునే అన్ని ఆర్థిక ప్రయోజనాలు చెల్లించేలా ఏర్పాట్లు చేస్తామని చెప్పి,ఇప్పుడు గ్రాట్యుటీ,అర్ధవేతన సెలవుల నగదు చెల్లింపులు చేయకుండా పెన్షనర్ల జీవితాలతో ఆట్లాడుకుంటున్నారన్నారు. అక్టోబర్ మూడవ తేదీన జరగబోయే మంత్రివర్గ సమావేశంలోనైనా ఉద్యోగుల ఆర్థిక విషయాలపై చర్చించి వెంటనే 12వ పి.ఆర్.సి కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు,30 శాతం మధ్యంతర భృతి,పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏ లలో కనీసం రెండింటినైనా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తుషార్ దూడి బుధవారం రోజున ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది పోలీస్ స్టేషన్లో ఉన్న రికార్డులను ఆయన పరిశీలించి క్రైమ్ కంట్రోల్ పై సీఐ సుబ్బరాయుడు కు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గంజాయి పై ఉక్కు పాదం మోపుతామన్నారు. మొదటిసారి గంజాయి కేసులు పట్టుబడ్డ వారిని ముద్దాయిగా చూడాలన్నారు జిల్లావ్యాప్తంగా గంజాయి పై అవేర్నెస్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు గంజాయి నివారణపై జిల్లా కలెక్టర్ తో చర్చించి అన్ని శాఖలతో కలిసి గంజాయి నివారణ పై చర్చలు జరపడం జరుగుతుందన్నారు గంజాయి విక్రయాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. స్కూల్స్ వద్ద 100 మీటర్ల పరిధిలో ఉన్న దుకాణాలపై నిఘా ఉంచడం జరుగుతుందన్నారు అదేవిధంగా మత ఘర్షణలు జరగకుండా ప్రజలంతా ఐక్యమత్యంగా ఉండే విధంగా ఎప్పటికప్పుడు గ్రామాల్లో పట్టణాల్లో సూచనలు చేయడం జరుగుతుందన్నారు దొంగతనాలను అరికట్టడం కోసం గస్తీలలో బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు ప్రజలు కూడా వారి వారి నివాస ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని దొంగతనాల నివారణ కొరకు సహకరించాలని కోరుతున్నామన్నారు ఎప్పటికప్పుడు ఎక్కడి కక్కడ రౌడీషీటర్లను ఏరువేయడం జరుగుతుందని హెచ్చరిస్తున్నామన్నారు.

మండలంలో బంగారు కుటుంబాల గుర్తింపు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు జరిగిన సమావేశంలో బంగారు కుటుంబాల గుర్తింపులో సచివాలయ సిబ్బంది పాత్ర కీలకం అంటూ ఎంపీడీవో చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.అట్టడుగున ఉన్న పేదలను గుర్తించి వారిని బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దే ఉద్దేశంతో ప్రభుత్వం చేపడుతున్న పి 4 విధానంలో సచివాలయ సిబ్బంది పాత్ర కీలకమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు . స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పి4 సర్వేపై మండలంలోని 19 సచివాలయాల సిబ్బందికి ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది బంగారు కుటుంబాలకు మార్గదర్శులకు వారధిగా పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో నిరుపేదలను గుర్తించి వారికి లబ్ధి చేకూర్చడానికి సర్వేను సమగ్రంగా చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్‌లు యాప్ల ద్వారా పి 4 సర్వేను చేపట్టే విధానంపై అవగా హన కలిగించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి ఆనందబాబు, రిసోర్స్ పర్సన్‌లు విజయ, పవన్, పంచాయతీ కార్యదర్శులు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

దేవీ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

విశాలాంధ్ర - చంద్రగిరి: తిరుపతి జిల్లా, చంద్రగిరి పట్టణంలో వెలసిన గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి దేవీ నవరాత్రి మహెూత్స వాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సతీ సమేతంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, సతీమణి పులివర్తి సుధా రెడ్డి పాల్గొన్నారు. ముందుగా టవర్ క్లాక్ వద్ద ఉన్న వినాయక స్వామి దేవాలయం వద్దకు ఎమ్మెల్యే సతీ సమేతంగా చేరుకున్నారు. శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ఈఓ మమత కూటమి నాయకులు, భక్తులు, ఎమ్మెల్యే దంపతులను సాదరంగా ఆహ్వానిం చారు. ఎమ్మెల్యే దంపతులు ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. శ్రీ వినాయక స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపించి వెండి కవచంతో కూడిన గజవాహన సమర్పణలో దాతలతో పాటు ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. గజ వాహనంపై ఉన్న తెరను తొలగించి భక్తులకు కనువిందు చేశారు. ఆలయ పూజారి ఎమ్మెల్యే దంపతులు, గజవాహన దాతలతో కలిపి గజ వాహనానికి ప్రత్యేక పూజలు జరిపించారు. అమ్మవారి వాహనమైన గజవాహనాన్ని టవర్ క్లాక్ వినాయక స్వామి ఆలయం నుంచి వాహనాన్ని మోస్తూ ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే, దాతలు కలిసి ఆలయ ఈవో చైర్మన్‌లకు అందజేశారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు, ఈవో, చైర్మన్, సభ్యులు కలసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే దంపతులకు కండువాలతో సత్కరించారు. ఆలయ పూజారి తీర్థప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ శాశ్వత గజవాహన ఉభయ దాతలు స్వర్గీయులు జి.ర్ రాజగోపాల్, సతీమణి జి.ర్ కుప్పమ్మల జ్ఞాపకార్థం వారి వారసులు జి.ర్ విజయ రాఘవులు, సతీమణి బేబీ రాణి, జి.ర్ చక్రపాణి, సత్యనారాయణన్, హేమావతి ఆధ్వర్యంలో ఈ వెండి గజవాహనాన్ని సమర్పించారు. అమ్మవారికి భక్తి, శ్రద్ధా గౌరవాలతో గజవాహనాన్ని సమర్పించిన దాతలకు ఎమ్మెల్యే ఇటువంటి మంచి కార్యాన్ని తల పెట్టిన వారిని అభినందించారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శాశ్వత ఉభయ దారులు, తాత్కాలిక ఉభయ దారులు గజవాహనం, గొడుగులు, అన్నదానంతో పాటు దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా, వైభవంగా జరిగేందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే పులివర్తి నాని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు, మండల అధ్యక్షుడు బాలక్రిష్ణమూర్తి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌస్ బాషా, జెడ్పీటీసీ మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, నరశింగాపురం సింగిల్ విండో అధ్యక్షుడు రాజులు గారి వినోద్ రెడ్డి, సురేష్ రెడ్డి, సక్కూరు ధనంజయరెడ్డి, మాజీ సర్పంచ్ దుబాసి రామ్మూర్తి, కన్నయ్య నాయుడు, తులశీస్వరరెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ధర్నా

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం డిస్టిక్ లేబర్ కార్యాలయం దగ్గర నామాలు పెట్టుకొని ధర్నా నిర్వహించి ఏసీఎల్ చిన్నలాలప్పకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాధాకృష్ణ హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. నారా లోకేష్ పాదయాత్రలో అనేక సెంటర్ల దగ్గర మేము అధికారంలోకి రాగానే మీ సంక్షేమ బోర్డును పునరుద్దరిస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీ వెల్ఫేర్ బోర్డుకు కోటి రూపాయలు సంక్షేమ బోర్డుకు జమ చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యేలకి, మంత్రులకి, ప్రభుత్వ అధికారులకు, జిల్లా కలెక్టర్ కి అనేక దఫాలుగా నిరసన తెలియజేసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సంక్షే బోర్డు పునరుద్ధనకై ఏమాత్రం చర్యలు తీసుకో లేదన్నారు. గత అసెంబ్లీ సమావేశంలో ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్యేలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ను పునరుద్దరణ చేస్తాం వాళ్లకి ఎన్నికలలో హామీ ఇచ్చాం అని మీ ఎమ్మెల్యేలు చెప్పినా ఏమాత్రం చీమ కుట్టినట్టు కూడా లేదన్నారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా మన రాష్ట్రంలో కూడా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న 46వేల క్లెయిమ్స్ రిలీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని భవన నిర్మాణ కార్మికుల సమీకరించి చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా మన్నారు. బిల్డింగ్ వర్క యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.శ్రీరాములు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారంగా 12 నెలల కావస్తున్న సంక్షేమ బోర్డును పునరుద్ధరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఎండి రవి కేవైరాజా. బిల్డింగ్ వర్క్ యూనియన్. అధ్యక్షులు కత్తిరవి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రవి హరిబాబు చంద్రబాబు ఆదం బాబు రత్నంవీరయ్య రామకృష్ణ బాబు యేసు. భాష.తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ఆధ్వర్యంలో శ్రీరామనగర్ కాలనీలో పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రప్ప మాట్లాడుతూ... ప్రతీరోజూ ఉదయం నుంచి రాత్రి వరకు చెత్త, దుమ్ముతో పోరాడుతూ పట్టణ ప్రజలకు పరిశుభ్ర వాతావరణాన్ని అందిస్తున్న పారిశుధ్య కార్మికులు నిజమైన అజ్ఞాత హీరోలు అన్నారు. మోదీ చెప్పిన 'స్వచ్ఛ భారత్' స్వప్నం ఈ కార్మికుల కృషితోనే సాకారం అవుతోందన్నారు. అందుకే మోదీ జన్మదిన వేడుకలు వారిని గౌరవించే విధంగా జరపడం మాకు గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండ్రిగ ఉమ, పోలింగ్ బూత్ అధ్యక్షులు ప్రియాంక, లత, జ్యోతి, అరుణ పాల్గొన్నారు.

జీవో నెంబర్ 5ను రద్దు చేయాలి

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణ పరిధిలోని బలిజ సంఘం నాయకులు సభ్యులు అందరూ బుధవారం రోజున రాయల్ పీపుల్స్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రాయల్ నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్ కుమార్ నేతృత్వంలో సమావేశం కావడం జరిగింది ఈ సమావేశంలో బలిజల మనోభావాలను దెబ్బతీసే జీవో నెంబర్ ఐదు ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ రాముకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మధుసూదన్ రాయల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న దొమ్మరి కులస్తులను గిరి బలిజగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇవ్వడాన్ని ఖండిస్తున్నామన్నారు. దొమ్మరి కులస్తుల జీవో నెంబర్ 1793 ను మేము కూడా వారి ఆవేదనను అర్థం చేసుకోగలము కానీ మా మనోభావాలకు భంగం కలిగించే విధంగా జీవో ఇవ్వడం సరైనది కాదని తెలియజేస్తున్నామన్నారు దొమ్మరి కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం వేరే పద్ధతిలో న్యాయం చేయాలని మేము సైతం కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో కాపునాడు అధ్యక్షుడు నాన్న బాలమణి బలిజ సంఘం అధ్యక్షులు నానా బాల గణేష్ ప్రధాన కార్యదర్శి పూల త్యాగరాజు నాసబాల కుమార్ రాయల్ పీపుల్స్ ఫ్రంట్ రాయలసీమ లీగల్ అడ్వైజర్ మనోహర్ రాయల్ పీపుల్స్ ఫ్రంట్ యూత్ సెక్రెటరీ అమర్నాథ్ కుమార్ పూల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి పౌష్టికాహారం భేష్

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని కొల్లాగుంట గ్రామంలో అంగన్వాడి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టిక ఆహారం భేష్ గా ఉందని మండల మెడికల్ అధికారి డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ దీపిక లు అంగన్వాడీ కార్యకర్త వల్లెమ్మను అభినందించారు. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంతో కుడుములు, వడలు, రొట్టెలు, అదేవిధంగా మొలకెత్తిన గింజలు, మునగాకుతో తయారుచేసిన వివిధ రకాలైన వంటకాలు పలువురికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా రమణి, కార్యకర్త వల్లెమ్మ, సుజాత, రాధిక, టిడిపి యువ నాయకుడు పవన్ కుమార్, వైద్య బృందం పాల్గొన్నారు.

యస్వీయూలో పరిశోధన ప్రయోగశాల భవన నిర్మాణం

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఈ రోజు రూసా ఫేజ్ 2.0లో భాగంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కింద కొత్తగా మంజూరైన రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ప్రయోగశాలలకు విశ్వవిద్యాలయం అధికారులు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య అప్పారావు మాట్లాడుతూ రూసా ఫేజ్-2 కింద రకరకాల పరిశోధనాత్మక కార్యక్రమాలు చేపట్టామని, రీసెర్చ్ ప్రయోగశాల కోసం మొత్తం ప్రాజెక్ట్ వ్యయం కింద 6 కోట్ల రూపాయలు వెచ్చించామని, ఈ పనులు తిరుపతిలోని రాష్ట్ర విద్య సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థద్వారా చేపడు తున్నామని అన్నారు.పరిశోధనలు, ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, సహకార ప్రాజెక్టుల నిర్వహణకు, సామర్థ్య నిర్మాణాన్ని ప్రోత్సహించడానికి, అత్యాధునిక సౌకర్యాలను అందించడానికి ఇలాంటి ప్రయోగశాలలు ఉపయోగపడతాయని వారు అన్నారు. ఈ భవనం అత్యాధు నిక పరిశోధనలను ప్రోత్సహించడంతో పాటు విద్యార్థులకు, అధ్యాపకులకు, పరిశ్రమలకు సహకారం అందిస్తుందని రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు తెలిపారు. రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డీన్ ఆచార్య నరసింహ, ఆచార్య బాలాజీ, ప్రిన్సిపాల్స్ ఆచార్య పద్మావతి, భాస్కర్ రెడ్డి, రూసా సిఇఒ వంశీ, ఇంజనీర్ తాండవకృష్ణ పాల్గొన్నారు.

రాజరాజేశ్వరి రూపంలో చౌడేశ్వరి దేవి అమ్మవారు

విశాలాంధ్ర-పుంగనూరు: మండలంలోని చదళ్ళ గ్రామంలో వెలిసి ఉండు శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి దసరా ఉత్సవాలను ఆలయ ట్రస్ట్ చైర్మన్ ఎన్ వేణు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు కావడం జరిగింది. అందులో భాగంగా అమ్మవారికి ఉదయాన్నే హోమాలు అభిషేకాలు ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించడం జరిగింది. అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి రూపంలో బుధవారం రోజున భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది అనేకమంది భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది ఆలయానికి వచ్చిన భక్తులందరికీ ఆలయ చైర్మన్ ట్రస్ట్ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులను అలరించడం జరుగుతుందని ఆలయ ట్రస్ట్ చైర్మన్ తెలియజేశారు.

ఎస్.కే.ఆర్. డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ దినోత్సవం

విశాలాంధ్ర-గూడూరు: స్థానిక ఎస్కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. దినోత్సవాన్ని విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి, గూడూరు పట్టణానికి చెందిన జి.ఎస్.టి ప్రాక్టీషనర్ ఇన్ డైరెక్ట్ ట్యాక్సెస్ అడ్వకేట్ కోట సునీల్ కుమార్ పాల్గొని విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని నైతిక విలువలు పెంపొందించుకొని జీవనోపాధికి కావలసిన జ్ఞానాన్ని అర్జించాలని సూచిస్తూ కళాశాల అభివృద్ధికి తన వంతుగా 50వేల రూపాయల విరాళం ప్రకటించారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ మహేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసులు, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.వీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు చేయూత సీఎం సహాయనిధి

బొజ్జల రిషితా రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సీఎం సహాయనిధిలో పేదలకు చేయూత అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్రెడ్డి సతీమణి రిషితారెడ్డి అన్నారు. ఏర్పేడు మండల పరిధిలో పదిమంది బాధితులకు రూ.4,79,050 చెక్కులను నేరుగా వారి ఇళ్లకే వెళ్లి అందజేశారు. దీంతో వారు సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్రెడ్డి, రిషితారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా మునెమ్మకు రూ. 60వేలు, సరోజమ్మకు రూ.58,835, తమ్మిరెడ్డి తిరుపాల్రెడ్డికి రూ. 30వేలు,పల్లం తిరుమలేష్కు రూ. 30వేలు, ఎం. చెంగమునిరెడ్డికి రూ56.585, రాధమ్మకు రూ.66,010, కుసుమకు రూ.23,400, వెంకటమునికి రూ.43,184, మంగయ్యకు రూ.24,320, పెంచులయ్యకు రూ.80,635ను అందజేశారు.

కొల్లా గుంటలో స్వస్థ నారి స్వశక్త్ అభియాన్

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోనే కొల్లా గుంట గ్రామంలో బుధ వారం స్వస్థనారి స్వశక్త్ అభి యాన్ కార్యక్రమం మండల వైద్యాధికారిణి డాక్టర్ భువనేశ్వరి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, క్యాన్సర్ అనేది మన ఆధునిక ప్రపంచంలో నిరంతరం పెరుగుతున్న వ్యాధి అని, పాన్ పరాగ్, గుట్కా పొగాకు వాడే వారికి నోటి క్యాన్సర్లు వస్తాయని అన్నారు. పొగాకు వాడకమును మానేయాలని పిలుపునిచ్చారు. గర్భముగా ఉన్న మహిళలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. వివిధ రకాలైన జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు మాత్రలు, టానిక్స్ పంపిణీ చేశారు. దాదాపుగా 190 మంది రోగులు హాజరయ్యారు అలాగే ఆయుర్వేదిక్ వైద్య అధికారిని డాక్టర్ దీపిక . అదేవిధంగా షుగర్ బిపి రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పెట్టడంపై గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు పవన్ కుమార్, జయచంద్ర, కేశవులు శెట్టి,తులసి రామ్, సోమేష్, సర్పంచ్ దివ్య గాంధీ, మండల వైద్య బృందం, అంగన్వాడి కార్యకర్తలు, హాయాలు, ఆశ వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు. వైద్య బృందానికి భోజనం షామియానా ఏర్పాటు చేశారు.

రెవెన్యూ శాఖపై ప్రభుత్వ నిర్లక్ష్యం

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: రాష్ట్రంలోని 26 జిల్లాల తహశీల్దార్లతో సమావేశాలు పూర్తి చేసినట్టు ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. తిరుచానూరులోని ఓ ప్రైవేటు హోటల్ (స్ప్రింగ్ హిల్స్) లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రెవెన్యూ శాఖ ప్రజలకి అత్యంత దగ్గరగా పనిచేసే కీలక విభాగమని పేర్కొంటూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. అయితే, ఒకరి పొరపాట్లను మొత్తం శాఖపై మోపడం అన్యాయమని, ప్రతి తహశీల్దారు ప్రజలతో మమేకమై మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. పీఆర్సి కమిషన్ను వెంటనే నియమించడంతో పాటు డీఏ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

గ్రీన్ అంబాసిడర్లలకు పెండింగ్ జీతాలు ఇవ్వాలి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు: విజయపురం ఎంపీడీవో కార్యాలయం దగ్గర మండలంలో పనిచేయు గ్రీన్ అంబాసిడర్ కార్మికులు పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ ఆ యూనియన్ మండల అధ్యక్షుడు రవి అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీలకు నిధులు విడుదల చేయడం జరిగింది. గతంలో అధికారులు ఇచ్చిన హామీ ప్రకారం పంచాయతీలకు ఇచ్చిన నిధులలో మొదటి ప్రాధాన్యత గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు కనీసం ఆరు నెలలు వేతనాలు వెంటనే పెట్టాలని డిమాండ్ చేశారు. కొంతమంది సెక్రటరీలు ఒక నెల మాత్రమే జీతం పెడతామని చెప్పడం సరైనది కాదు డబ్బులు వచ్చినప్పుడు కార్మికులకు వేతనాలు చెల్లించాలి కావున ఆరు నెలకు ప్రతి పంచాయతీలోనూ జిల్లా వ్యాప్తంగా జీతాలు చెల్లించాలి. ఒక్కొక్క కార్మికుడికి 10 నుంచి 18 నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయి ఇప్పుడు పంచాయతీలకు నిధులు కేటాయించినప్పుడు మండల ఎంపీవో మరియు పంచాయతీ సెక్రెటరీ గ్రీన్ నంబర్స్ ఫర్ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు కనీసం ఆరు నెలలు జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జీతాలు ఇవ్వకపోతే ఆ కుటుంబాలు ఏం తిని బతకాలని వాళ్ళ పిల్లల్ని ఏ విధంగా చదివించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం విజయ పురం ఎంపీడీవో లేనందున సీనియర్ అసిస్టెంట్కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఎంపీడీవో ఫోన్ ద్వారా మాట్లాడి ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న వేతనాలుసంబంధించి ప్రస్తుతానికి ఆరు నెలల వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు యేసు పాదం, గ్రీన్ అంబాసిడర్ మండల నాయకులు రవి, ఏలుమలై, మనీ వేలు, సుగుణ, అమ్ములు, చిట్టెమ్మ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండలంలోని శివాడి శ్రీ కాళికాదేవి దేవాలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్చకులు బసవరాజు తెలియజేశారు. శివాడి గ్రామానికి చెందిన లేట్ కె రమేష్ ధనంజయ జగ్గ చారి లోకనావాచారి మరియు మడివిలి కులస్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామస్తులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలియజేశారు.

గిరి బలిజను రద్దు చేయాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గిరిబలిజను రద్దు చేయాలని బలిజసేన అధ్యక్షుడు కుప్పాల వెంకటేష్(దమ్మురాయల్) కోరారు. బుధవారం తహసీల్దారును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కువశాతం ఉన్న బలిజలకు రిజర్వేషన్లు లేక అణిచివేతకు గురవుతున్నారన్నారు. ఇలాంటి సమయంలో చిన్న కులాలను బలిజ పేరుతో కలుపుతూ అవమానిస్తునారన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కాపు బలిజ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. దొమ్మరి కులాని బలిజ కులం వ్యతిరేకం కాదని వారిని కూడా గౌరవిస్తూ మరొక పేరు సూచించాలని తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి గిరి బలిజను రద్దు చేయాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, నరేంద్ర, రమణగారి మురళి, జాజాల ముని, రమణగారి అనిల్, సతీష్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

కామాక్షి దేవి అలంకరణలో బంగారమ్మ

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరంలోని శ్రీ బంగారమ్మ ఆలయంలో బుధవారం దసరా నవరాత్రి ఉత్సవలలో భాగంగా ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాలైన పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనాభాగ్యం కల్పించారు. వివిధ గ్రామాల నుండి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణి చేశారు. సాయంత్రం అమ్మవారిని కామాక్షి దేవి అలంకరణ ఏర్పాటు చేశారు. ఉభయ దారులుగా చాముడేశ్వరి, శ్రీధర్ రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కె.ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, భక్తులు పాల్గొన్నారు.

పూతలపట్టు నియోజకవర్గంలో పి4 ట్రైనింగ్

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టు మండలం. బుధవారం పూతలపట్టు నియోజకవర్గంలో పి4 ట్రైనింగ్ కార్యక్రమం లో భాగంగా పూతలపట్టు మండలంలోని గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీనివాసులు , కాన్స్టిట్యూయెన్సీ స్పెషల్ ఆఫీసర్ సూరి బాబు, మండల అభివృద్ధి అధికారి నాగరాజు మరియు యంగ్ ప్రొఫెషనల్ రెడ్డి ప్రసాద్ ప్రధాన అతిథులుగా హాజరై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పి4 శిక్షణ ద్వారా గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందికి ప్రజా సేవల అందజేతలో మరింత పారదర్శకత, సమర్థత పెరుగుతుందని తెలిపారు.

కోరినకోర్కెలు తీర్చే తల్లి గంగమ్మ: ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బుధవారం తాతయ్యగుంట గంగమ్మ తల్లి గాయత్రి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే గాయత్రి దేవి హోమం సాంప్రదాయబద్ధంగా జరిగింది. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు దంపతులు హోమంలో పాల్గొన్నారు. హోమం అనంతరం అమ్మవారిని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఆయన సతీమణి సత్యవతి దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దంపతులకు ఆలయపాకమండలి ఛైర్మన్ మహేష్ యాదవ్, ఈఓ జయకుమార్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. తిరుపతి ప్రజలం దరిపై గంగమ్మ ఆశీశ్శులు మెండుగా ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. కోరిన కోర్కెలు తీర్చే గంగమ్మ తల్లని ప్రతి ఒక్కరు దర్శించి ఆమె చల్లని దీవెనలకు ప్రీతిపాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

ఆలయాల వద్ద భద్రత కట్టుదిట్టం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: మండలంలో గత కొన్ని నెలలుగా దేవాలయాలలో దొంగతనాలు జరుగుతుండడం తెలిసిన విషయమే. ఈ దొంగతనాల దృష్ట్యా పలమనేరు రూరల్ సిఐ పరుశురాముడు ఇకమీదట ఇలాంటి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. జరిగిన దొంగతనాలకు గాను నిందితులను గుర్తించినట్లు ఆయన తెలియజేస్తున్నారు. త్వరలోనే గుళ్ళకు సంబంధించిన బంగారు మరియు డబ్బులను రికవరీ చేయడం జరుగుతుందని, ఆలయాల వద్ద భద్రతా చర్యలపట్ల ఆలయ కమిటీలు దృష్టి సారించాలని, గత కొంతకాలంగా ఆలయాల్లో హుండీ చోరీలు జరుగుతూ విలువైన ఆభరణాలు డబ్బులు చోరీలకు పాల్పడుతున్న దృష్ట్యా ఆలయ కమిటీలు కూడా ఆలయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని, కాపలాదారున్ని ఉంచి,విలువైన ఆస్తులను భద్రపరచాలని, హుండీలలో ప్రతినెల నగదును లెక్కించి బ్యాంకులలో భద్రపరుచుకోవాలని, ఆలయాల వద్ద పోలీసు శాఖ వారు కూడా గట్టి భద్రతా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

గిరిజనుల అభివృద్ధే కూటమి లక్ష్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గిరిజనుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి అన్నారు. తొట్టంబేడు మండలం పాయ్య ఎస్టీ కాలనీలో బుధవారం జనసేన నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు ఆధార్కార్డులు, రేషన్కార్డులు లేవని దీంతో తమ పిల్లలను పాఠశాలలకు పంపాలంటే ఇబ్బందులు పడుతున్నామని, అదే విధంగా ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నామని జనసేన నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన జనసేన నాయకులు సమస్యలను స్థానిక సచివాలయం అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పదించిన వారు ఆధార్, రేషన్కార్డు లేనివారి పేర్లను నమోదు చేసుకున్నారు. గంధం శ్రీనివాసులు, మణి, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కుమారుడు రాహుల్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కార్వేటి నగరం: డాక్టర్ విఎం థామస్ కుమారుడు విఎం రాహుల్ జన్మదిన వేడుకలు కార్వేటినగరం పట్టణం ముస్లిం మైనారిటీ హజరత్ మహబూబ్ సుభాని దర్గా వద్ద కేక్ కట్ చేసి, ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ సోదరులు ఫూలన్ సాహెబ్, అబ్దుల్ రెహమాన్, షేక్ సం దాని, షాజహాన్ ఖాన్, సాజిద్ భాష, జమాల్ బాషా, సలీం, షర్ఫుద్దీన్, ఖాదర్ భాషా, ఇర్ఫాన్, జైల, అజీజ్, మహమ్మద్, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్, లైఫ్ టైం మెంబర్గా రాజేంద్ర

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం రాయలపురం గ్రామానికి చెంది ప్రస్తుతం బెంగుళూరులో డాన్స్ మాస్టర్గా సేవలందిస్తున్న కొణిదెల రాజేంద్ర బాబుకు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ లైఫ్ టైం నెంబర్ గా ఢిల్లీ వారు నియమించడం జరిగింది. ఇటీవలే తమిళనాడుకు చెందిన ఆసియ ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ కొణిదెల రాజేంద్రకు డాన్స్ మాస్టర్ గాను మరియు సోషల్ సర్వీస్ చేసినందుకుగాను గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. ప్రస్తుతం తనకు ఈ పదవి రావడానికి సపోర్ట్ చేసిన అహ్మద్ సోహెబ్ బెంగళూర్ వాళ్లకి రాజేంద్ర కృతజ్ఞతలు తెలియజేశారు. నేను బెంగళూరులో చేస్తున్న సోషల్ సర్వీస్ గుర్తించి వాళ్లు నాకు ఈ మెంబర్షిప్ ఇవ్వడం జరిగిందని ఈ పదవిలో నేను నావంతు ప్రజలకు ఉపయోగపడే విధంగా సహాయం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతానని అన్నారు. రాజేంద్ర కు ఈ పదవి రావటంతో స్థానికులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

'పటాకా' పురుగుమందుపై రైతులకు హెచ్చరిక

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఎం/ఎస్ ట్రాపికల్ అగ్రో సిస్టం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై తయారుచేసిన ప్రొఫెనోఫాస్ 40% ఈసి సైపర్ మెత్రిన్ 4% ఈసి, (బ్యాచ్ నెంబర్ టిపిసిబి 250146, (ట్రేడ్ పటాకా) అనే పురుగుమందు ప్రభుత్వ ప్రామాణిక పరీక్షల్లో నిర్ధారిత ప్రమాణాలకు అనుగుణంగా లేవని నిర్ధారించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఈ బ్యాచ్ నంబర్ పురుగుమందును వాడకూడదని జిల్లా వ్యవసాయ అధికారులు హెచ్చరిం చారు. జిల్లా వ్యవసాయాధికారి వివరాల ప్రకారం, సదరు బ్యాచ్ ను కొనుగోలు లేదా వాడడం వల్ల పంటలకు, ఆరోగ్యానికి హానికరంగా ఉండవచ్చని సూచన ఇవ్వబడినదని, రైతులు ఈ హెచ్చరికను గమనించి జాగ్రత్త వహించాలని ఆ ప్రకటనలో తెలియజేశారు.

బాధిత కుంటుంబానికి చేయూత

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణానికి చెందిన వినయ్ బాబు అనే వ్యక్తికి 2020వ సంవత్సరంలో కోవిడ్ కారణంగా అతని రెండు కాళ్ళు తుంటి ఎముకలు పూర్తి గా చెడిపోయి రెండు కాళ్లకు తుంటి మార్పిడి అర్జెంటుగా చేయించుకోవాలని డాక్టర్స్ సూచించారు. ఈ విషయమై మయూరి శ్యామ్ యాదవ్ కు తెలపగా దీని గురించి క్లబ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు రెడ్డికి సీనియర్ రోటేరియన్ దశరధరామిరెడ్డి తెలపగా దానికి స్పందించి మా రోటరీ క్లబ్ సభ్యులు సహకారంతో రూ.20,500, బాలాజీ కాలేజ్ స్టూడెంట్స్ సహకారంతో రెండు వేల రూపాయలు, డిఆర్డబ్ల్యు కాలేజ్ రోట్రాక్ట్ విద్యార్థుల సహకారంతో 1500 రూపాయలు వెరసి మొత్తం 23 వేల రూపాయలను రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు రెడ్డి జాయింట్ సెక్రెటరీ టి.సురేష్ రెడ్డి రోటరీ క్లబ్ సభ్యులు చేతులమీదుగా వినయ్ బాబు కుటుంబసభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు రెడ్డి, జాయింట్ సెక్రెటరీ టి. సురేష్ రెడ్డి, రోటేరియన్స్ పాల్గొన్నారు.

దళితులపై దాడులను నియంత్రించాలి

డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.నాగరాజు

విశాలాంధ్ర-చిత్తూరు: పలమనేరు నియోజక వర్గం, గంగవరం మండలం, బూడిద పల్లె గ్రామంలో ఇటీవల దళితులపై అగ్రవర్ణాలు వారు జరిపిన దాడిని దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.నాగరాజు తీవ్రంగా ఖండించారు. గత కొన్ని సంవత్సరాలుగా బూడిదపల్లె గ్రామంలో నివాసం ఉంటున్న దళితులకు సంబంధించిన ఇంటిని అగ్రవర్ణాల వారు కూల్చి వేయడం తో అవమానానికి లోనై పురుగుల మందు తాగి చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న మణెమ్మను బుధవారం దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.నాగరాజు, నాయకులు పి.గజేంద్ర బాబు, కే.విజయ గౌరీ, వి.జి.జ్యోతి బాబు, ఎన్. జలంధర్, ఏ.జమిలాబిలు పరామర్శించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ దళితులపై దాడులు పెరిగిపోతున్న అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించక పోవడం బాధా కరమన్నారు, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్య తరగతికి శ్రీరామరక్ష

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్య తరగతి ప్రజలకు శ్రీరామరక్ష అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్, సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలుపుతూ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ నరేంద్ర మోదీ ప్రభుత్వం గతంలో నాలుగు స్లాబ్లుగా ఉన్న వాటిని రెండు స్లాబ్లుగా ప్రవేశ పెట్టిన నరేంద్ర మోదీ, నిర్మలా సీతారామన్, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలుపుతూ కోలా ఆనంద్, సామంచి శ్రీనివాస్ మార్కెట్ వర్తకులు, వినియోగదారులతో ధన్యవాద తీర్మానాలు చేశారు. అనంతరం తల్లి పేరుతో ఒక చెట్టు కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, మండల అధ్యక్షులు పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, టీడీపీ నేతలు మహబూబ్ భాషా, పుష్పనాథ్, కొరియర్ రవి, నెల్లూరు సుబ్రమణ్యం, అడపాల శ్రీనివాసులు, నవాబ్, బీజేపీ నాయకులు జాన్ మధుకర్, శ్యాంచంద్ గెహ్లాట్, అన్నపూర్ణమ్మ, రాజా రాయల్, భీమవరం నరేష్, అమ్మపాళెం రమణారెడ్డి, బాల గురవయ్య, హరీష్, ఆనంద్, వెంకటరమణ రెడ్డి, జనం కోసం వేణు, మునిరాజ, పురుషోత్తం, మోహన్, కిశోర్, మణి, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల పింఛన్లు పెంచాలి



విశాలాంధ్ర-పుత్తూరు: ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు వృద్ధాప్య పింఛన్ల కంటే కూడా తక్కువ మొత్తాలతో దుర్భర జీవితం గడుపుతున్నారని విశ్రాంత ఆర్టీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామచంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దాదాపు జీవితకాలం శ్రమించి ఆర్టీసీ అభివృద్ధికి సేవలందించిన ఉద్యోగులు నేడు కేవలం మూడు వేల రూపాయల పింఛన్లతో భారమైన జీవితం గడుపుతు న్నారని తెలిపారు. వృద్ధాప్యంలో వచ్చే రోగాలకు కూడా ఈ పింఛన్లు సరిపోవడం లేదని వాపోయారు. రాష్ట్రంలో తమలాంటి విశ్రాంత ఉద్యోగులు అనేకమంది దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని వివరించారు. సంక్షేమ ప్రభుత్వాన్ని నడిపే కూటమి ఈ దుస్థితిని గుర్తించి, ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్లతో సమానంగా కనీసం నాలుగు వేల రూపాయలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గ్రామీణ మహిళలు మరుగుదొడ్లు ఉపయోగించాలి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: ప్రతి మహిళ మరుగుదొడ్లను ఉపయోగించాలి, బహిరంగ మల మూత్ర విసర్జనకు స్వస్తి పలకండి మరుగుదొడ్లు వాడండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే స్త్రీల బాధ్యత ఇంచార్జి ఎంపీడీవో మోతి మహిళలకు మరుగుదొడ్లపై అవగాహన కల్పించారు. మండలంలో పలు గ్రామాలలో ఇన్ చార్జ్ ఎంపీడీవో మోతి బుధవారం ఆర్ అనంతపురం గ్రామంలో మరుగుదొడ్ల వాడకంపై అవగాహన కల్పించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో ఓడిఎఫ్ క్రింద మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. మరుగుదొడ్లు వాడకాన్ని ప్రతి మహిళ ఉపయోగించాలా ఎందుకంటే ఇది వ్యక్తిగత ఆరోగ్యం, భద్రత మరియు గోప్యతకు చాలా ముఖ్యం. బహిరంగ మల విసర్జన నివారించడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుంది. బహిరంగ మల విసర్జన నివారించడం ద్వారా, మనం ఒక స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చునన్నారు.

ఘనంగా నేషనల్ సర్వీస్ స్కీమ్ డే

విశాలాంధ్ర-పుత్తూరు: పిల్లారి పట్టులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు నేషనల్ సర్వీస్ స్కీమ్ డే ను ఘనంగా నిర్వహించారని ప్రిన్సిపల్ ఎస్‌వి కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ తిరుమల రాజు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వంటి వేదికలు విద్యార్థుల్లో సేవా స్ఫూర్తి, సమాజంపై బాధ్యతాభావం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. మరొక విశిష్ట అతిథి డి.గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కేవలం విద్యలోనే కాకుండా, సమాజహితం కోసం కూడా శ్రమించాలి. చిన్న చిన్న సేవా కార్యక్రమాలు సమాజంలో పెద్ద మార్పులకు దారితీస్తాయని గుర్తు చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ ఎస్.వి. కుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు పొందే అనుభవాలు, భవిష్యత్తులో వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయి. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రతిజ్ఞ చేశారు మరియు వివిధ పోటీల్లో విజేతలైన విద్యా వాలంటీర్లకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సాగర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విభాగాధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తిరుపతిలో జాబ్ మేళా

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 27 శనివారం ఉదయం 8 గంటలకు తిరుపతి రూరల్ మండలం, వేదాంతపురం లోని డా.ఆర్.సి.రెడ్డి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆర్. లోకనాథం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళా ద్వారా శ్రీ సిటీ, తిరుపతి, చెన్నై ప్రాంతాల్లోని 11 బహుళ జాతీయ కంపెనీలలో 450కి పైగా ఉద్యోగా అవకాశాలు కల్పించనున్నట్లు అర్హతలు: 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ కోసం చివరి తేదీ సెప్టెంబర్ 26 కాగా, స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కూడా కలదని రిజిస్ట్రేషన్ కొరకు https://naipunyam.ap.gov.in/user-registration లో నమోదు చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్ అనంతరం అభ్యర్థులు తమ ప్రొఫైల్‌లో అన్ని కంపెనీలకు దరఖాస్తు చేసి, అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాలకు 7013509543, 9988853335 నెంబర్లను సంప్రదించవచ్చని ఆ ప్రకటనలో తెలియజేశారు.

పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తిరుపతిలోని డా.బి.ఆర్. అంబేద్కర్ స్టడీ సర్కిల్ ద్వారా వివిధ పోటీ పరీక్షల టైర్ -2, మెయిన్ పరీక్షలకు ఉచిత వసతి సౌకర్యంతో కూడిన రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వబడనుందని జిల్లా కోఆర్డినేటర్ టి.పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు. స్టడీ సర్కిల్ డైరెక్టర్ వి.ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు ఈ శిక్షణ కార్యక్రమం ఐబిపిఎస్ (క్లర్క్ అండ్ ప్రొబేషనరీ ఆఫీసర్), ఆర్ఆర్బి (ఆఫీసర్ స్కేల్ 2,3 ఆఫీస్ అసిస్టెంట్), ఎస్ఎస్సి (సిజిఎల్టియర్-2) వంటి పరీక్షలకు సంబంధించి నిర్వహించబడుతుందని తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా గ్రాడ్యుయేట్ డిగ్రీ కలిగి ఉండాలని, సంబంధిత పరీక్షల టైర్-1 లేదా ప్రిలిమినరీ పరీక్ష రాసి ఉండాలని (ఫలితాలు రానివారికి కూడా అవకాశం ఉంటుందని) ఆమె వివరించారు. కుటుంబ వార్షికాదాయం రూ. 6 లక్షల లోపు ఉండాలని, సీట్ల కేటాయింపులో ఎస్సి 80%, ఎస్టి 6%, బీసీ 10%, ఓసి 4%, పిడబ్ల్యుడి 3% కేటాయింపు ఉంటుందని తెలిపారు. 60 రోజులపాటు జరిగే ఈ ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ తిరుపతి, విశాఖపట్నం స్టడీ సర్కిల్స్‌లో నిర్వహించబడనుందని, సెప్టెంబర్ 24 నుండి దరఖాస్తుల సమర్పణ ప్రారంభమవుతుందని, అక్టోబర్ 6 చివరి తేదీగా నిర్ణయించబడిందని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక కోసం అక్టోబర్ 12న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించబడుతుందని తెలిపారు. అనంతరం అక్టోబర్ 22న శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ కుల, ఆదాయం, విద్యార్హత సర్టిఫికెట్లు, ఫోటో, టైర్-1 పరీక్ష వివరాలు తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని సూచించారు. హాల్ టికెట్లు ఆన్లైన్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. మరిన్ని వివరాల కోసం https://apstdc.apcfss.in వెబ్‌సైట్‌ను 8639627455, 8142224539 నెంబర్లను సంప్రదించవచ్చని, అలాగే సందేహాల నివృత్తికి తిరుపతిలోని డా.బి.ఆర్. అంబేద్కర్ స్టడీ సర్కిల్ కార్యాలయాన్ని లేదా ఏపీ ఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ జిల్లా కోఆర్డినేటర్‌ను సంప్రదించవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మంత్రిని కలిసిన పోతుకుంట విజయబాబు

విశాలాంధ్ర-పుత్తూరు: బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుపతికి వచ్చిన రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం తిరుపతిలోని తాజ్ హోటల్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద లోకేష్ బాబుని కలిసి స్వాగతం పలికారు. లోకేష్ బాబు తనను సాదరంగా పలకరించారని విజయ్ బాబు తెలిపారు.

కల్వర్టుపై పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని గోకుల్ సర్కిల్ నందు మదనపల్లి రోడ్డు లో ఉన్న కలవర్టుపై గుర్తు తెలియని వ్యక్తి అతిగా మద్యం సేవించి ఒకసారి గా కిందికి పడడం వలన అక్కడకక్కడే మృతి చెందడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతుడి యొక్క వివరాలు ఆరా తీయడం జరిగింది వివరాలు తెలియకపోవడంతో మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తామన్నారు.

సమాజసేవే నిజమైన విద్య

విశాలాంధ్ర-పుత్తూరు: సమాజ సేవ ద్వారా నిజమైన విద్యను పొందవచ్చని, ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) ద్వారా విద్యార్థులకు సేవాభావం కలబడుతుందని డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. బుధవారం జాతీయ ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ యువత సామాజిక బాధ్యతతో ముందుకు వస్తే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, ఎన్ఎస్ఎస్ ద్వారా సహకార భావం, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక సేవాగుణం మొదలైన లక్షణాలు అలవాడతాయని అన్నారు. జాతీయ సేవా పథకం ద్వారా రక్తదానం, ఆరోగ్య శిబిరాలు, విపత్తు నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ వంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ కె శ్రీనివాసులు అన్నారు. ఎన్ఎస్ఎస్ దినోత్సవ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కోటేశ్వరయ్య, ఎన్ఎస్ఎస్ అధికారి కే.శ్రీనివాసులు, డాక్టర్ సి.వెంకట కృష్ణయ్య, డాక్టర్ ఎం.శ్రీనివాసులు తదితర అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కొమ్మనేటూరులో పోషణ మాసోత్సవం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల పరిధిలోని కొమ్మనేటూ రూ పంచాయతీ లోని తిరువెంగళాయపల్లి అంగన్వాడీ కేంద్రం నందు 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అధికారి మెహబూబి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. తల్లి పాలే బిడ్డకు శ్రీ రామ రక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ చెంచు లక్ష్మీ, పద్మశ్రీ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ సత్యమ్మ తల్లి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట పట్టణం భగత్ సింగ్ కాలనీలో వెలసిన శ్రీ సత్యమ్మ తల్లి ఆలయంలో బుధ వారం అమ్మవారు గాజుల అలంకరణ లో విశేషంగా భక్తులకు దర్శనమిచ్చా రు. ఆలయ నిర్వాహకులు నూతనంగా తయారుచేసిన అమ్మవారి పంచలోహ విగ్రహానికి అర్చకులు విశేష అభిషేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయం ఆవరణలోని రాగి వేప చెట్టులకు శాస్త్ర యుక్తంగా వేద పండితులు కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. తరువాత భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీదేవి అలంకరణలో బోయకొండ గంగమ్మ

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ దసరా మహో త్సవాల సందర్భంగా రెండవ రోజున పార్వతీ దేవి అలంకరణలు దర్శనమిచ్చారు ఉభయదారులుగా ఎం వేణుగోపాల్ రెడ్డి శ్రీమతి సుగుణ తిరుపతి ఎస్ రామచంద్రయ్య కృష్ణవేణి సోమల గుణ నేత్ర గురు ప్రసాద్ బెంగళూరు రాఘవేంద్ర మమత చిక్కబల్లాపూర్ దుర్గ చంద్రశేఖర్ రెడ్డి రామాపురం కడప జి ఆర్ ఎస్.రమణ ఫ్యామిలీ బోయకొండ ఉబయదారులుగా పూజలో పాల్గొన్నారు ఆలయ ఈవో ఏకాంబరం శాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అమ్మవారి ప్రతిమ గల బ్యాగు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పోషణ మాసవారోత్సవాలు

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరు పేట మండలం, జంగాల గుంట గ్రామంలోని అంగన వాడి స్కూల్ నందు బుధవారం 8వ రాష్ట్రీయ పోషణ మాస వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సిడిపిఓ జ్యోతి కిరణ్, సూపర్వైజర్ లక్ష్మీ నారాయణమ్మ హాజరైనారు. జ్యోతి కిరణ్ మాట్లాడుతూ రోజు వారి ఆహార పదార్థాల్లో చక్కెర, సాల్టు, రైస్ తగ్గించుకోవాలని మరియు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని తెలియపరిచినారు. ఈ కార్యక్రమం జంగాలగుంట అంగన్వాడి టీచర్ నందిని, మన్నేముతేరి అంగనవాడి టీచర్ జయమ్మ ఆధ్వర్యంలో జంగాలగుంట గ్రామస్తులు, పిల్లలు పాల్గొనడం జరిగింది.

నందమూరి బాలకృష్ణను కలిసి ఎమ్మెల్యే బొజ్జల

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అమరావతిలో అసెంబ్లీ సమావే శాలు జరుగుతున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో బుధవారం సమావేశాల విరామ సమ యంలో హిందూపురం ఎమ్మెల్యే, సినీహీరో నందమూరి బాలకృష్ణను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వారు చర్చించారు. అనంతరం ముక్కంటి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

28న ఉచిత సంతాన సాఫల్యత శిబిరం

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు పట్టణం బేరిశెట్టి కళ్యాణ మండపంలో సెప్టెంబర్ 28వ తేదీన ఉచిత సంతాన సాఫల్యత శిబిరం జరగనుంది.తిరుపతి ఏఆర్సి ఫెర్టిలిటీ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలకు ఉచిత సంతాన సాఫల్యత శిబిరం నిర్వహించనున్నారు.శిబిరంలో పాల్గొనే సంతానం లేని వారిని ఏఆర్సి ఫెర్టిలిటీ గైనకాలజిస్ట్ డాక్టర్ లావణ్య నాయుడు పరీక్షించి సంతాన సాఫల్యతకు అవసరమైన వైద్య పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రధానంగా తల్లి కావాలని కోరుకునే వారు, బిడ్డకు జన్మనిచ్చి సంపూర్ణ మహిళగా సంతృప్తి పొందాలని కొనేవారు ఈ శిబిరంలో పాల్గొని సంతాన సాఫల్యత కోసం వైద్యం చేయించుకోవాలని ఈ సందర్భంగా ఏఆర్సి ఫెర్టిలిటీ వైద్య సిబ్బంది కోరారు. ఈ అవకాశాన్ని సంతానం లేని వారు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పంచాయతీ ప్రజలకు సేవ చేసేందుకు వస్తున్నా



విశాలాంధ్ర-చంద్రగిరి: తొండవాడ గ్రామపంచాయతీ ప్రజలకు సేవ చేసేందుకు వస్తున్నానని తనను ఆశీర్వదించాలని యువత రాజకీయాల్లోకి ఎందుకు రాకూడదంటూ యువ నాయకుడు నందకుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయాల్లో వంశపార్యం అయిన కారణంగా వారి పిల్లలు ఎదుగుతున్నారని రాజకీయాలు అంటరానివని, అనవసరమని యువత బావిస్తున్నారని తాను ప్రజలకు సేవ చేయాలనే తపనతో ప్రభుత్వ ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి రాజకీయ అరంగేట్రం చేయనున్నానని పేర్కొన్నారు. ఈ యువ నాయకుడు నందకుమార్ ఇప్పటికే తమ పంచాయతీ ప్రజలతో మమేకమవుతూ తనను గెలిపిస్తే చేపట్టే కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు దూసుకెళుతున్నాడు.

రైతులు ఇన్సూరెన్స్ మార్టిగేజ్ ద్వారా లబ్ధి పొందండి

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని సింగల్ విండో కార్యాలయంలో బుధవారం సింగల్ విండో అధికారులచే రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా సీఈవో కే సి జ్యోతి రామ్ మాట్లాడుతూ రైతులు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, నెలకు 20 రూపాయలు ఇన్సూరెన్స్ చేసినట్లయితే 5 లక్షల వరకు లబ్ధి పొందవచ్చునని, హౌసింగ్ మార్ట్ గేజ్ ద్వారా తక్కువ వడ్డీలకు రుణం పొందవచ్చునని, బంగారుపై తక్కువ వడ్డీతో రుణాలు ఇవ్వడం జరుగుతుందని, పంటలను నిలువ ఉంచుకోవడానికి గిడ్డంగుల సౌకర్యం కలదని తక్కువ ధరలకే గిడ్డంగులు అద్దెకు ఇవ్వబడుతాయని అవసరం ఉన్నవారు తమను సంప్రదించవ లయునని, ఈ పథకాలను మండల రైతులు సద్వినియోగపరుచుకోవాలని, తెలియజేశారు.సింగల్ విండో అధ్యక్షులు నాగరాజు నాయుడు మాట్లాడుతూ రైతులకు కావలసినటువంటి పాడిపంటల ప్రత్యామ్నాయల గురించి తమతో చర్చించినట్లయితే తమ సహాయ సహకారాలు ఎప్పటికీ అందించడం జరుగుతుందని, రైతులు సింగల్ విండో కార్యాలయం ద్వారా లబ్ధి పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సింగల్ విండో సభ్యులు దివాకర్ రెడ్డి విశ్వనాథ్ తో పాటు సింగల్ విండో అధికారులు మోహన్ కంప్యూటర్ ఆపరేటర్ త్యాగరాజన్ సేల్స్ మాన్ సల్మా భాస్కర్ మేనేజర్ నాయక్ సూపర్వైజర్ విజయభాస్కర్ పాల్గొని రైతులకు సలహాలు సూచనలు చేయడం జరిగినది.

అంగన్వాడి సెంటర్‌లో పోషకాహార ప్రదర్శనలు

విశాలాంధ్ర-పుత్తూరు: వడమాల పేట స్వస్థ్ నారి స్వసక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు సెప్టెంబర్ 17వ తారీకు నుండి అక్టోబర్ 16వ తారీకు వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వైద్యశాఖ మరియు ఐసిడిఎస్ ప్రతిరోజు సచివాలయం పరిధిలో ప్రజలకు ముఖ్యంగా మహిళలకు ఆరోగ్య పరీక్షలు గర్భ కోశ పరీక్షలు, రక్త హీనత పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి వారికి అవసరమైన సూచనలు సలహాలు, ఐసిడిఎస్ మరియు వైద్య సిబ్బంది తెలియజేస్తున్నారు. దీనిలో భాగంగా ఈరోజు పూడి సచివాలయం పరిధిలో వైద్య ఆరోగ్యశాఖ మరియు ఐసిడిఎస్ కలిసి క్యాంపు నిర్వహించడం జరిగినది. ఈరోజు కార్యక్రమంలో భాగంగా స్థానిక స్థానికంగా దొరికే ఆకుకూరలు కూరగాయలు పండ్లు మరియు చిరుధాన్యాలు ప్రదర్శన మరియు వాటితో తయారు చేసుకునే ఆహార పదార్థాలలో ఉండే పోషక విలువల గురించి ప్రదర్శించడం జరిగినది రాగి పిండి మరియు అన్ని చిరుధాన్యాలతో కలిసి చేసిన పిండితో తయారు చేసుకునే ఆహార పదార్థాలను ప్రదర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సందీప్ మాట్లాడుతూ మునగాకు పొడిలో ఉండే పోషక విలువలు మరియు గర్భిణీలు బాలింతలు రక్తహీనత లేకుండా ఉండడానికి మునగాకు పొడి ఉపయోగం గురించి తెలియజేశారు. అనంతరం గర్భిణీలకు ఆకుకూరలను అందించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బి గీతాంజలి హెల్త్ సూపర్వైజర్లు మంజుల లలిత ఆశా వర్కర్లు ఏఎన్ఎం కనకమ్మ అంగన్వాడీ టీచర్లు చంద్రమ్మ వసంతమ్మ అహల్య మరియు ముని కన్నెమ్మ పాల్గొన్నారు.

ధనవంతులను గుర్తించండి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: పి4 ప్రోగ్రాం అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం చేపడుతున్న కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంటూ ఇన్చార్జి ఎంపీడీవో మోతి తెలిపారు. మండల కేంద్రంలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులకు పి-4 సర్వే పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాలలో నిరుపేదలగాఉన్న వారిని గుర్తించి వారికి చేయూతనిచ్చుటకు రాష్ట్ర ప్రభుత్వం తల పెడుతున్నది. సంపద అధికంగా ఉన్న కుటుంబాలను గుర్తించి అట్టడుగున ఉన్న కుటుంబాలకు సపోర్టుగా నిలబడడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. సచివాలయాల్లో ఉన్న సమాచారంతోపాటు సర్వే గ్రామ సభల ద్వారా వారిని గుర్తించాలన్నారు.ఈ సర్వే ద్వారా అట్టడుగున ఉన్న వారిని గుర్తిస్తారు.లబ్ధిదారుల ధ్రువీకరణ అనంతరం వారి వివరాలను సమృద్ధి బంధనమ్ ప్లాట్‌ఫాంలో ఉంచుతారు. లబ్ధిపొందాల్సిన ఫ్యామిలీలను సాయం చేసే ఫ్యామిలీలతో అనుసంధానించడమే ఈ పీ-4 విధానంలో సర్కారు పాత్ర .-ఈ విధానం ద్వారా అట్టడుగున ఉన్న 20% మందికి మేలు జరుగుతుంది. ప్రభుత్వం, ప్రైవేటుతో పాటు ప్రజలు భాగస్వాములై పేదరిక నిర్మూలన కోసం పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కే రవీంద్రనాథ్, ఏ.ఎస్.ఓ రమేష్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎనిమిది మంది కలిసి వ్యక్తిపై దాడి



విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని పుదీపట్ల పంచాయతీ మిట్టూరు గ్రామానికి చెందిన గణేష్ పై నిమ్మలపల్లి మండలం పిటావాండ్లపల్లి గ్రామానికి చెందిన సతీష్ అతని స్నేహితులు కలిసి పెళ్లి పత్రిక ఇవ్వాలని కొలింపల్లి క్రాస్ వరకు రావాలని గణేశుని పిలిపించి అతనిపై దాడి చేసి గాయపరిచారు రక్తగాయలైన గణేష్ స్పృహతప్పి పడి ఉండడం చూసి చుట్టుపక్కల వారు 108 సహాయంతో పుంగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు స్థానిక చౌడేపల్లి పోలీస్ సిబ్బంది దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గణేష్ బంధువులు తెలిపారు.

లక్ష్మీదేవి అలంకరణలో పెద్ద శేష వాహనంపై అమ్మవారు

విశాలాంధ్ర-చంద్రగిరి: దేవీ నవరాత్రుల్లో భాగంగా మొదటి రోజైన బుధవారం శ్రీ మూలస్థాన ఎల్లమ్మ అమ్మవారు లక్ష్మీదేవి అలంకరణలో పెద్ద శేష వాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. తిరుపతి మాజీ కౌన్సిలర్ కె.డబ్ల్యు విజయ్ కుమార్, చంద్రగిరి పాతపేటకు చెందిన చిన్నంగారి లావణ్య సత్యనారాయణ దంపతులు, మల్లయపల్లి గ్రామస్తులు ఉభయ దాతలు గా వ్యవహరించారు. అమ్మవారిని ఆలయం మండపం వద్ద వేంచేయింపచేసి పూజారులు వివిధ రకాల పుష్పాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి పురవీధుల్లో ఊరేగింపు చేశారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మంగళ హారతులు ఇస్తూ అమ్మవారికి కృపకు పాత్రులు అయ్యారు. ఉభయ దాతలకు ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి దర్శన భాగ్యం కలిగించి తీర్థ ప్రసాదాల అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

కట్ట పుట్టాలమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలం కరకంబాడి చెరువు కట్ట కింద వెలసిన శ్రీ కట్ట పుట్టాలమ్మ ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతుంది.అమ్మవారు నవరాత్రులు ఒక్కోరోజు ఒక్కో అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. బుధవారం శ్రీ కట్ట పుట్టాలమ్మ అన్నపూర్ణా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తూ కటాక్షించారు. అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారిని భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ పాడి రాజేంద్ర ముదిరాజ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఆలయ ప్రాంగణాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలు, విద్యుత్ కటౌట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పాడి రాజేంద్ర ముదిరాజ్ మాట్లాడుతూ శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఆలయంలో చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవిగా సర్వమంగళ దేవి

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు పట్టణంలోని శ్రీకళ్యాణ వీరభద్రస్వామి ఆలయంలో విజయదశమి నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతుంది. ఇందులో భాగంగా బుధవారం సర్వమంగళ దేవి అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ ధర్మకర్త ఇందూరి రవికుమార్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19న ప్రారంభమైన విజయదశమి నవరాత్రి వేడుకలు అక్టోబర్ మూడవ తేదీ వరకు కొనసాగనుంది.ఈ నేపథ్యంలో బుధవారం సర్వమంగళ దేవికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు.అంతకు మునుపు సర్వమంగళ దేవి అమ్మవారిని వివిధ కాయగూరలతో అలంకరించారు. దీంతో అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చింది. విజయదశమి నవరాత్రుల వేడుకలు పురస్కరించుకొని పట్టణంలోని భక్తులు ఆలయాన్ని సందర్శించి అన్నపూర్ణ దేవికి పూజలు జరిపారు. ఆలయాన్ని సందర్శించిన సందర్శించిన భక్తులందరికీ ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు.

బాలకృష్ణాపురంలో స్వస్థనారి స్వపరివార్

ఉచిత ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర-సత్యవేడు: మండలంలోని బాలకృష్ణపురం గ్రామంలో స్వస్థనారి స్వపరివార్ ఆరోగ్య శిబిరం బుధవారం నిర్వహించారు. దాసుకుప్పం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ క్రిస్టల్ దాస్ ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరానికి పలువురు రోగులు పాల్గొన్నారు. వీరిని డాక్టర్ క్రిస్టల్ దాస్ పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగ డాక్టర్ క్రిస్టల్‌దాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలు పని భారం పక్కకు పెట్టి ఆరోగ్యం కోసం సమయం వెచించాలన్నారు. ముఖ్యంగా 40 సంవత్సరాలు పైబడిన మహిళలు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలి కోరారు. మహిళలు గర్భకోశ వ్యాధుల పట్ల అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో దాసుకుప్పం ఎంపి హెచ్ఈఓ సుబ్రహ్మణ్యం, ఏఎన్ఎం లావణ్య, అంగన్వాడి కార్యకర్తలు పార్వతి, రూన్సీ, సూపర్వైజర్ చెంచులక్ష్మి, ఎంఎల్ హెచ్పిలు, ఆశ వర్కర్లు, పలువురు కిషోర్ బాలికలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్, జేసి, ఎస్పీలకు ఆహ్వానపత్రికలు అందజేసిన దుర్గామాత ఆలయ ధర్మకర్త

విశాలాంధ్ర - వి. కోట: దశరా శరన్నవరాత్రులలో భాగంగా మండల కేంద్రంలోని దుర్గా మాత ఆలయంలో ఈ నెల ముప్పైయవ తేదిన జరిగే పాల కలశాల శోభాయాత్రలో పాల్గొనాలని బుధవారం స్థానిక ఆలయ ధర్మకర్త ఎస్. ఆర్. దామోదర్ రెడ్డి. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ నివాసులుతో కలసి జిల్లా అధికారులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ విద్యార్థి, ఎస్పీ తుషార్ డూడి, పలమ నేరు సబ్ కలెక్టర్ భవానీ లకు నేరుగా ఆహ్వాన పత్రికలు అందజేశారు. సంద ర్భంగా దేశంలోనే ఎక్కడా లేని విధంగా వేల మంది మహిళలు పాల కలశా లతో ర్యాలీగా బయలుదేరి వారే స్వయంగా దుర్గమ్మకు పాలాభిషేకం చేయ డంవి.కోటలోనిదుర్గామాత ఆలయ ప్రత్యేకతగా అధికారు లకు వివరించారు.

కాణిపాకం దేవస్థానం మరింత అభివృద్ధి

విశాలాంధ్ర- పూతలపట్టు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి స్వామివారి తీర్థప్రసాదాలు జ్ఞాపికను అందజేసిన ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంచే నియమితులైన దేవస్థానం చైర్మన్ సురేంద్రబాబు ఏ.మణి నాయుడు, విజయవాడలోని అసెంబ్లీ చాంబర్ నందు కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కాణిపాకం దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి దేవి అలంకారంలో శ్రీ శక్తి చాముండేశ్వరిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: దేవి శరన్నవ రాత్రుల 3వ రోజు సంద ర్భంగా తిరుపతి రూరల్ మండలంలోని తుమ్మలగుంట క్రాస్ రోడ్ యల్ ఎస్ నగర్ కాలనీలో గల శ్రీశక్తి చాముండేశ్వరి అమ్మవారికి బుధవారం ప్రత్యేక పూజా కార్యక్ర మాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు అభయమిచ్చారు. ఉదయం ప్రత్యేక అభిషేకం, అలంకారం, హెూమం నిర్వహించగా, ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి, ఉభయ దారులు, దాతలు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఉభయ దారులుగా డి. రాజేశ్వరి, డి. వీణా, మంగారి జయచంద్రారెడ్డి, యం.జయలక్ష్మిలు వ్యవహ రించారు. ముఖ్య అతిథులుగా కన్స్యూమర్ కోర్టు జడ్జి స్నేహలత, తెదేపా నాయకులు మబ్బు దేవనారాయణరెడ్డి, బీజేపీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి యం. పురుషోత్తం నాయుడు దంపతులు, లాయర్ వెంకట్ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఉభయదారులు, ముఖ్య అతిథులకు ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న వారికి అమ్మవారి తీర్థప్రసాదాలు, చీరలు, అమ్మవారి పోటోలు బహూకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పురోహితులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని అన్నదానంలో పాల్గొన్నారు.

తిరుపతికి చేరుకున్న ముఖ్యమంత్రి

ఘన స్వాగతం పలికిన అధికారులు, ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం బుధవారం సాయంత్రం తాజ్ హెూటల్ నందు ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ కు చేరుకున్న ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ లకి ఘన స్వాగతం లభించింది. సెక్రటరీ ఎవి రాజమౌళి, రెవె న్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి అన గాని సత్యప్రసాద్, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, ఆ.ప్ర. రాష్ట్ర దేవాదాయ మంత్రి ఆనం రామనారా యణ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువన్షి, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి, చంద్రగిరి, పూతలపట్టు, సత్యవేడు ఎమ్మెల్యేలు అరణి సన్రీనివా సులు, పులివర్తి నాని, మురళి మోహన్, ఆదిమూలం, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ హరి ప్రసాద్, ఏపీ గ్రీనింగ్ బ్యూటీఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, శాప్ చైర్మన్ రవి నాయుడు, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, తదితర అధికారులు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ముఖ్యమంత్రి హెలిప్యాడ్ వెలుపల కార్యకర్తలు, ప్రజలు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన తిరుమలకు బయలుదేరి వెళ్లారు.

నారా బ్రాహ్మణికి ఘన స్వాగతం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: తిరుపతి పర్యటన నిమిత్తం విచ్చేసిన నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణికి బుధవారం రేణిగుంట విమానాశ్రయంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. శ్రీకాళహస్తి కలంకారీ శేషవస్త్రంతో సన్మానించి... ముక్కంటి ప్రసాదాలు అందజేశారు. కార్యక్ర మంలో తెలుగు మహిళలు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఆర్వో ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో లైన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయానికి వివిధ ప్రాంతా ల నుంచి వచ్చే ప్రజల కు తాగునీటి సమస్య నివారించేందుకు లైన్స్ క్లబ్ ఏడు లక్షల వ్యయంతో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసింది. ఈ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రారంభించి లైన్స్ క్లబ్ మరి న్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో డిఆర్ఓ మోహన్ కుమార్, లైన్స్ క్లబ్ గవ ర్నర్ అశ్వత నారాయణ , దాత భానుమూర్తి రెడ్డి, లైన్స్ క్లబ్ చైర్ పర్సన్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

- శాసనసభలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు వాసుల చిరకాల కల చిత్తూరు యూనివర్సిటీఅని 115 సంవత్సరా లుగా జిల్లా కేంద్రంగా ఉన్న చిత్తూరులో యూనివర్సి టీ, ఇతర ఉన్నత విద్యాసంస్థలు లేకపోవడం యువతకు తీరని లోటని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో వెల్లడిం చారు. బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మె ల్యే యూనివర్సిటీ ఏర్పాటు ఆవశ్యకతపై మాట్లా డారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో విశ్వవిద్యాల యాలు, ఇతర ఉన్నత విద్యా సంస్థలు, కేంద్ర విద్యా సంస్థలు అన్నీ తిరుపతిలో స్థాపించారు. అయితే ప్రస్తుతం జిల్లా విడిపోవడంతో జిల్లా కేంద్రం చిత్తూ రు బోసిపోయింది. చిత్తూరుతో సహా.. పూతల పట్టు, జీడి నెల్లూరు, పలమనేరు నియోజకవ ర్గాలకు సంబ ంధించి యూనివర్సిటీ, కేంద్ర విద్యా సంస్థలు లేకపో వడంతో ఉన్నత విద్య కోసం యువత ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారు. 2024 ఎన్నికల్లో చిత్తూరు లో యూనివర్సిటీ ఏర్పాటు చేయిస్తామని స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచార సభలో హామీ ఇచ్చారు. ప్రస్తుతం చిత్తూరులో ఉన్న పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నాక్ ఎగ్రేడ్ తో నడుస్తోంది. వంద ఎకరాలకుపైగా స్థలం అందు బాటులో ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చాక కళాశా లలో మెరుగైన సౌకర్యాలు కల్పించాం. ప్రస్తుతం చిత్తూరు నలువైపులా జాతీయ రహదా రులు, ఎక్స్ ప్రెస్ హైవేలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి .ఈ పరిస్థితుల్లో చిత్తూరులో అత్యున్నత సౌకర్యాలతో విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సభలో ప్రస్తావిం చారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమా ధానం ఇస్తూ చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటు బాధ్యత, తన పైన, ఎమ్మెల్యే పైనా ఉందని. ఈ బాధ్యతను ఇద్దరు కలిసికట్టుగా పూర్తి చేస్తామని, చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఫల, పుష్ప ప్రదర్శన, మీడియా సెంటర్ ప్రారంభించిన టీటీడీ చైర్మన్

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు బుధవారం తిరుమ లలో కల్యాణ వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఫల, పుష్ప, ఫోటో ప్రదర్శనతో పాటు రామ్ భగీచా-2 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను ప్రారంభిం చారు.ఈ సందర్భంగా మీడియా సెంటర్ లో చైర్మన్ మాట్లాడుతూ బుధవారం సాయంత్రం ధ్వజారోహణంతో ప్రారంభమయ్యే వార్షిక బ్రహ్మోత్సవాల వైభవాన్ని ఫల, పుష్ప, ఫోటో ప్రదర్శన ప్రతిబింబిస్తోందని తెలిపారు. తిరుమలలో రవాణా, క్యూ లైన్ విధానం, అన్నప్రసాదం, లడ్డు ప్రసాదం పంపిణీ తదితర విశేషాలను తెలియజేసే అరుదైన ఫోటోలు ఆకర్షణగా నిలుస్తున్నాయని అన్నారు. ఆయుర్వేద, అటవీ శాఖ, శిల్పకళాశాల స్టాల్స్‌ను ఆయన అభినందిం చగా, టీటీడీ పబ్లికేషన్స్, అగరబత్తి స్టాల్‌ను కూడా సందర్శిం చారు.గార్డెన్ విభాగం రూపొందించిన ఘటోత్కచ, బకాసుర, సురస, ద్రౌపది స్వయంవరం వంటి పురాణ నేపథ్య పుష్ప అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని చైర్మన్ కొనియాడారు. అదేవిధంగా, బెంగళూరుకు చెందిన కళాకారిణి శ్రీమతి గౌరి రూపొందించిన సైకత శిల్పంలో ఆనందనిలయ విమాన వెంకటేశ్వరుని మోసుకెళ్తున్న మహాగరుడ రూపకల్పన విశేషంగా ఆకట్టుకుంటోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిరుమలలో మీడియా అందిస్తున్న సేవలను అభినందిం చిన చైర్మన్ శ్రీ వేంకటేశ్వర స్వామి వైభవాన్ని స్ఫూర్తిదాయకంగా ప్రచారం చేస్తున్నారని ప్రశంసించారు. ప్రతికూల అంశాలు ఉంటే వాటిని తన దృష్టికి తీసుకురావాలని, వాటికి పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తామని, వాటిని సంచలనాత్మకంగా చూపించడం మానుకోవాలని మీడియాకు సూచించారు. స్వామి అనుగ్రహంతో భక్తులందరూ వార్షిక బ్రహ్మోత్సవాలను ఆనందంగా తిలకించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, జనకీదేవి, శాంతారామ్, నరేష్ కుమార్, జంగా కృష్ణమూర్తి, చీఫ్ పీఆర్వో డా.టి.రవి, గార్డెన్ డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణు దీక్షిత్, ఎస్వీ శిల్ప కళాశాలకు చెందిన వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.